మంత్రి మల్లారెడ్డి గెలుపు కోసం కృషి చేద్దాం



బోడుప్పల్: బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం కృషి చేద్దామని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి పిలుపునిచ్చారు. 4వ డివిజన్ పరిధిలో సోమవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 9 ఏళ్లలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆ పార్టీని మళ్లీ గెలిపిస్తాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి ఆగం కావొద్దన్నారు. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చీరాల నర్సింహ, సహకార బ్యాంక్ డైరెక్టర్ జడిగె రమేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నేతలు ఏనుగు ప్రతాప్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి.. చెంగిచర్లలో వసతులు ఏవీ..?



బోడుప్పల్: మంత్రి మల్లారెడ్డి, బోడుప్పల్ నగర పాలక సంస్థ పాలకవర్గం చెంగిచర్లలో మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. చెంగిచర్ల చౌరస్తాలో నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, రాపోలు రాములుతో కలిసి కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి బోడుప్పల్‌కు ఒక్క రూపాయి కూడా ఫండ్ తీసుకురాలేదన్నారు. నగర పాలక సంస్థ నిధులను కూడా దుబారా చేశారన్నారు. బోడుప్పల్, చెంగిచర్ల ప్రధాన రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, నగర ప్రజలు నడిచేందుకు నరకంగా మారాయన్నారు. ఈ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుంచి తనకు ప్రతి ఒక్కరూ ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, నేతలు కుర్రి శివశంకర్, కొత్త గోపాల్‌గౌడ్, యాదయ్య, గుర్రాల వెంకటేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



మేడిపల్లి: సకలజనుల అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా అని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బాకారం రాజశేఖర్, ట్రెజరర్ ఉప్పు వెంకట్‌నారాయణ, కొంత మంది బీజేపీ కార్యకర్తలు సోమవారం డాక్టర్ ప్రీతి భద్రారెడ్డి, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు పీర్జాదిగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

మేడ్చల్ గడ్డపై గులాబీ జెండా



మేడిపల్లి: మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని పీర్జాదిగూడ 24వ డివిజన్ కార్పొరేటర్ ఎంపల్లి అనంతరెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం మారుతినగర్, ప్రశాంత్‌నగర్, ఓంవిహారికాలనీ, సాయినగర్ కాలనీల్లో పాదయాత్రలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి మల్లారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 24వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వండి



బోడుప్పల్: మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహరెడ్డి అన్నారు. 23వ డివిజన్ పరిధిలోని గాయత్రిహిల్స్, మల్లయ్యనగర్, సాయిఅనుశ్రీ కాలనీల్లో సోమవారం వజ్రేష్‌యాదవ్ సతీమణి, మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మితో కలిసి నిర్వహించిన గడప గడప ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగుచెందారని, అభివృద్ధితో పాటు అందరికీ సంక్షేమం అందాలంటే కాంగ్రెస్‌కు ఓటెయ్యాలని కోరారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్‌యాదవ్‌కు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో కార్పొరేటర్లు రాసాల వెంకటేశ్‌యాదవ్, పులకండ్ల హేమలతా జంగారెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు బద్దుల సుగుణ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉట్కూరి శారద, కాలనీవాసులు పాల్గొన్నారు.

నిజాయితీకి పట్టం కట్టండి



ఉప్పల్: ఉప్పల్‌లో నిజాయితీకి పట్టం కట్టాలని, ఓటు అమ్ముకోవద్దని.. నమ్ముకోవాలని ఉప్పల్ స్వతంత్ర్య అభ్యర్థి అమిరిశెట్టి దేవేందర్ ఓటర్లను కోరారు. ప్రచారంలో భాగంగా సోమవారం ఉప్పల్‌లో ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థించారు. స్థానిక సమస్యలు తెలిసిన తనకు ఓటు వేసి గెలిపిస్తే అందుబాటులో ఉండి సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. 30వ తేదీన ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలని, జోలే గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో వివిధ కాలనీ సంఘాల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



మర్రి రాజశేఖర్‌రెడ్డిని ఆలింగనం చేసుకుంటున్న బీఆర్ఎస్ నేత రమణారెడ్డి



అల్వాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి

బీఆర్ఎస్‌తోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్/గౌతంనగర్: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలే బీఆర్ఎస్ గెలుపునకు ఉపయోగపడతాయని బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో స్థానిక నాయకులు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి, మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మల్కాజిగిరి సర్కిల్‌లో దశాబ్ద కాలంగా ఉన్న సమస్యలతో పాటు ప్రతి కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామన్నారు.

మధుసూదననగర్‌లో..

కాలనీ సంక్షేమ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని మధుసూదనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి, జితేందర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ హాజరయ్యారు.

అల్వాల్‌లో..

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపునకు అందరూ కృషిచేయాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.



మధుసూదన్‌నగర్‌లో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

మంత్రి కేటీఆర్‌ను కలిసిన బుర్ర అశోక్‌కుమార్‌గౌడ్

మంత్రి కేటీఆర్‌ను గౌతంనగర్ డివిజన్ దయానంద్‌నగర్‌కు చెందిన తెలంగాణ రాష్ట్ర సోలార్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర అశోక్‌కుమార్‌గౌడ్ కలిశారు.

ఉద్యోగులకు అండగా ఉంటాం..

మల్కాజిగిరి: రైల్వే ఉద్యోగులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. లాలాగూడ గ్యారేజి వర్క్‌షాపు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ ఆకుల నర్సింగరావు కాలనీలో వైశ్య సంఘం నాయకుడు రాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి, మహారాష్ట్ర బీఆర్ఎస్ ఇన్‌చార్జి కల్వకుంట్ల వంశీధర్‌రావు, తులసీదాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి



మంత్రి కేటీఆర్‌తో సోలార్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర అశోక్ కుమార్‌గౌడ్



వైశ్య సంఘం నాయకుడు రాచర్ల శ్రీనివాస్‌తో మర్రి రాజశేఖర్‌రెడ్డి

అవకాశం ఇవ్వండి.. అన్నీ తానై పనిచేస్తా

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్: ఉప్పల్‌లో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. స్థానికులు, మహిళలు ఆయనకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటైన తర్వాత గౌడ కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేశారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. సంఘం ప్రతినిధులు బజారు హరినాథ్‌గౌడ్, మీనంపల్లి అశోక్ గౌడ్, పండ్ల శ్రీనివాస్, అరటికాయల భాస్కర్, కందికంటి అశోక్ కుమార్ గౌడ్, బింగి భరత్ పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో..

చిలుకానగర్‌లో బీఆర్ఎస్ నేత పిట్టల నరేష్ ఆధ్వర్యంలో పలువురిని పార్టీలోకి ఆహ్వానిస్తూ రాగిడి లక్ష్మారెడ్డి కండువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

మల్లాపూర్: మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మల్లాపూర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత కరుణాకర్‌గౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.

బండారి లక్ష్మారెడ్డిని గెలిపిద్దాం..

హబ్సిగూడ: మాదిగల అభివృద్ధి, సంక్షేమం దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మాదిగలకు దళితబంధు ప్రవేశపెట్టడం అభినందనీయం అన్నారు.



చిలుకానగర్‌లో కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు



ఉప్పల్ గౌడ సంఘం సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో..

రాష్ట్రంలో కాంగ్రెస్‌కే అధికారం

కర్నాటక మంత్రి రామలింగారెడ్డి

ఉప్పల్: ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి గెలుపు కోరుతూ కర్నాటక మంత్రి రామలింగారెడ్డి సోమవారం ఉప్పల్‌లోని పలు ప్రాంతాల్లో అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల గురించి ప్రజలకు ఆయన వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పే కాంగ్రెస్ అవుతుందని ఆయన అన్నారు. హబ్సిగూడ, ఉప్పల్ డివిజన్లలో పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

ఏ ఇంటికి వెళ్లినా.. కాంగ్రెస్‌కు భరోసా..

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజితా రెడ్డి కోరారు. సోమవారం మల్లాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచీ అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. ఏ ఇంటికి వెళ్లినా హస్తం గుర్తుకు ఓటు వేస్తామని భరోసా ఇస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేసిందని, పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నెమలి అనిల్‌కుమార్, పీజీ సుదర్శన్, ఉమేష్‌గౌడ్, జమీలా బేగం, రాజుగౌడ్, సద్గుణరావు, బాలరాజ్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, నుసత్‌ఖాన్, రాజేష్, ఎస్వీ కిట్టు, బెల్లం శ్రీను, మధుసూదన్ రెడ్డి, సాయిగౌడ్, ఫసియుద్దీన్, మహేష్ నాయక్, మనోహర్, మల్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్‌లో కర్నాటక మంత్రి రామలింగారెడ్డి తదితరులు



ఉప్పల్‌లో ప్రచారం చేస్తున్న మందుముల పరమేశ్వర్‌రెడ్డి



మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితారెడ్డి

ఏ కష్టం వచ్చినా ఆదుకునే నేతనే ఎన్నుకోవాలి

ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

ఉప్పల్: ఉప్పల్ శాసనసభకు పార్టీలు మారే వ్యక్తులు, ఎలక్షన్లలో ఓడిపోతే కనబడని వారు, నేర చరిత్ర కలిగినవారు పోటీ పడుతున్నారని, వారి పట్ల ఓటర్లు జాగ్రత్తగా ఉండాలని ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ సూచించారు. ఉప్పల్ కావేరినగర్‌లో సోమవారం స్థానిక నేతలు శ్రీధర్‌గుప్తా ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావేరినగర్‌లో నీళ్లు వచ్చినా బీఆర్ఎస్ అభ్యర్థి ఒక్కరోజు కూడా కనబడలేదన్నారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు, మళ్లీ ఓట్లు అడిగేందుకు వస్తున్నారు. కొత్తగా పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు రాలేదు. ఓటుకు రూ.5 వేలు ఇస్తామంటున్నారు. ఏనాడూ ప్రజలను పట్టించుకోని కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. తనను గెలిపిస్తే రేకుల ఇళ్లు, పెంకుటిళ్లు, మట్టి గోడల ఇళ్లున్న పేదలకు ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన పథకం కింద ఇళ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఉప్పల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు చాలా చురుగ్గా ఉన్నారని, తెల్లవారితే చాలు ఎక్కడ ఇసుక వేసినా, ఇటుక వేసినా, స్లాబ్ వేసినా గద్దల్లా వాలిపోయి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పెద్ద మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఉప్పల్ కావేరి నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానికులు

ధనబలానికి, జనబలానికి మధ్య పోరాటం

మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి రాంచందర్‌రావు

మల్కాజిగిరి: ధనబలం, జనబలం మధ్య జరుగుతున్న పోరాటంలో ఎమ్మెల్యేగా అవకాశమిస్తే నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి రాంచందర్‌రావు అన్నారు. అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో, పార్కుల్లో మార్నింగ్ వాకర్స్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలు ఈసారి విజ్ఞతతో ఓటును ఉపయోగించుకోవాలని కోరారు. టీడీపీ, కాంగ్రెస్‌లతో పాటు బీఆర్ఎస్ అభ్యర్థులకు రెండుసార్లు అవకాశం ఇచ్చినా నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. అర్హులైన వారికి ఇళ్లు కూడా కట్టించలేకపోయారన్నారు. చెరువుల అభివృద్ధి, ఆర్‌యూబీ నిర్మాణం అటకెక్కాయన్నారు. ఈసారి బీజేపీకి అవకాశం ఇస్తే కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే మోదీ ప్రభుత్వ సహాయంతో సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి అనేక సమస్యలు తెలిశాయని, వాటిని పరిష్కరిస్తానన్న నమ్మకం ఉందన్నారు. గతంలో ఉన్న కార్పొరేటర్ల కంటే బీజేపీ కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లలో ఘననీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. బృందావన్ గార్డెన్స్‌లో బ్రాహ్మణ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన విప్ర సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు.



విప్ర సమ్మేళనంలో రాంచందర్‌రావు